APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 67 | జూలై 29 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## నిరసనకారులపై లాఠీచార్జ్, పోలీసుల దౌర్జన్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

ఢిల్లీ : నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.

## చరిత్ర సృష్టించిన విండీస్ బౌలర్

ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియం వేదికగా పాకిస్థాన్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్టు జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో విండీస్ ఆల్ రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ అదిరిపోయే బౌలింగ్‌తో ప్రపంచ రికార్డును సృష్టించాడు. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో తన తొలి ఐదు ఓవర్లలో గ్రీవ్స్ 27 పరుగులు ఇచ్చి ఒక వికెట్ కూడా తీయలేదు. అయితే తన సెకండ్ స్పెల్‌లో మాత్రం అద్భుతం చేశాడు. గ్రీవ్స్.. తన రెండో స్పెల్‌లో ఒక పరుగు కూడా ఇవ్వకుండా వరుసగా ఐదు ఓవరుసగా ఐదు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున మొత్తం ఐదు వికెట్లు పడగొట్టాడు. దీంతో వరుసగా ఐదు ఓవర్లు మెయిడిన్ చేసిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. 2016లో జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ నెలకొల్పిన వరుసగా నాలుగు వికెట్ల మెయిడిన్ల రికార్డును తాజాగా గ్రీవ్స్ అధిగమించాడు. అలానే టెస్టుల్లో గ్రీవ్స్‌కు ఇది తొలి ఐదు వికెట్ల ఘనత కావడం విశేషం.

# ఆ రెండు నోట్లు రద్దు

## ...పెద్ద నోట్ల సంగతేంటి ?




దేశంలో మరోసారి నోట్ల రద్దు కాబోతున్నాయా అని జనంలో కంగారు పెరుగుతోంది. ఎందుకంటే అందరికీ గత చేదు అనుభవాలు గుర్తుకు వస్తున్నాయి. సరిగ్గా ఇప్పటికి పదేళ్ళ క్రితం 2016 నవంబర్ 8న 500 అలాగే 1000 రూపాయల నోట్లు రద్దు చేశారు. దాంతో శీతాకాలంలో జనం పడ్డ అవస్థలు అన్నీ ఇన్నీ కావు అని గుర్తు చేసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పెద్ద నోట్లు రద్దు కావు కానీ కొత్త నోట్లు మార్కెట్ లోకి రాబోతున్నాయని అధికారికంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. చిన్న నోట్లు ఎక్కువ మంది చేతులలో ఉంటాయని అందువల్ల వాటిని ఈసారి ప్లాస్టిక్ రూపంలోకి మార్చి జనం చేతులలో ఉంచబోతున్నారు అని అంటున్నారు. అదే సమయంలో వేయి రూపాయలు అయిదు వందల రూపాయలు నోట్లు రద్దు భయాలు సందేహాలు పడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వంతో పాటు భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా స్పష్టం చేసింది. దేశంలో ఎలాంటి కొత్త నోట్ల రద్దు లేదా డీమోనిటైజేషన్ జరగబోదని అధికారికంగా పేర్కొంది. వేయి రూపాయలు రూ.500 లేదా చిన్న నోట్లు రద్దు అవుతున్నాయంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని పీబీఐ ఫ్యాక్ట్ చెక్ తేల్చి చెప్పింది. అయితే రూ.100, రూ.200 వంటి చిన్న డినామినేషన్ నోట్ల లభ్యతను పెంచేందుకు మాత్రమే ఆర్బీఐ బ్యాంకులకు నిర్దేశాలు ఇచ్చింది అని చెబుతున్నారు. మరో వైపు చూస్తే రూ.10, రూ.20 విలువైన పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం పార్లమెంట్‌లో తెలిపింది. అయితే పాత కాగితపు నోట్లు రద్దు కావని, కొత్తవి వాటితో పాటు సమాంతరంగా మార్కెట్లో ఉంటాయని కేంద్రం వెల్లడించడం ఊరటను ఇచ్చే విషయంగా చూస్తున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టనున్న రూ.10, రూ.20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుందని తెలుతోంది. దేశంలో ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్లాస్టిక్ నోట్ల మన్నికతో పాటు పనితీరు ఎలా ఉంది అన్నది పరిశీలించడమే ఈ క్షేత్ర స్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశంగా కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఒక వేళ ఈ నోట్ల మన్నిక సంతృప్తికరంగా ఉంటే కనుక మార్కెట్ లో పూర్తి స్థాయిలో 10 రూపాయలు 20 రూపాయల ప్లాస్టిక్ నోట్లు దిగుతాయని అంటున్నారు. ఇక జనాల చేతులలో ఎక్కువగా ఉండేవి ఈ చిన్న డినామినేషన్లే కాబట్టి త్వరగా పాడవుతున్నాయని వాటిని తిరిగి ముద్రించడానికి ఎక్కువ ఖర్చు అవుతోందని భావించే ప్లాస్టిక్ వైపుగా మారుతున్నట్లుగా చెబుతున్నారు. చూడాలి మరి ఈ ప్రయోగం ఏ మేరకు సక్సెస్ అవుతుందో. ఒక ఈ ప్రయోగం సక్సెస్ అయితే తరువాత కాలంలో అయినా వేయి అయిదు వందల నోట్లు కూడా ప్లాస్టిక్ రూపంలోకి మారే చాన్స్ ఉండొచ్చు. ఎందుకంటే నకిలీ బెడద వీటికి ఉండదు, పైగా బ్లాక్ మనీని అరికట్టవచ్చు అన్న ఉద్దేశ్యంతోనే అని అంటున్నారు.

## మిగిలింది వారమే.. 'సర్'



హైదరాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువు సమీపిస్తుండగా ఇంకా స్పందించాల్సిన ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. మిగిలిపోయిన వారి అడ్రస్?లను తెలుసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు, సిబ్బందితో సహా అందరూ ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణపై దృష్టి కేంద్రీకరించారు. గతంతో పోలిస్తే కొంత పరిస్థితి మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ.. ఇంకా ఎన్యుమరేషన్ పత్రాలు ఇవ్వాల్సిన వారు అధికంగానే ఉండటం గమనర్హం. వాటి అందజేతకు కొందరు నిరాకరిస్తుండగా.. మరికొందరు అందుబాటులో లేకపోవడంతో డిజిటలైజేషన్ ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఇంటి అడ్రసులు మారిన వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి సమాచారం అందించి ఎన్యుమరేషన్ పత్రం అందజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో సర్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మొత్తం 5,13,144 మంది ఓటర్లు ఉన్నారు. సర్‌లో భాగంగా వీరందరికి ఎన్యుమరేషన్ పత్రాలను జూన్ 25 వ తేదీన ప్రారంభించారు. ఇప్పటివరకు 3,77,223 మంది ఓటర్లు డిజిటలైజేషన్ పూర్తి చేశారు. వారిలో వాస్తవంగా 2,88,740 మాత్రమే కాగా.. 56.3 శాతం నమోదయింది. అందుబాటులో లేనివారు, మృతులు, అడ్రసలు మారిన వారితో కలిపి 88,483 మంది ఉన్నట్లు తేల్చారు. నియోజకవర్గం పరిధిలో ఇంకా స్పందించాల్సిన ఓటర్లు 1,35,921 మంది ఉన్నారు. సర్ ప్రక్రియ ఆగస్టు 3వ తేదీన ముగుస్తుంది. కేవలం వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఇంత తక్కువ వ్యవధిలో లక్షకు పైగా ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలు తీసుకొని డిజిటలైజేషన్ చేయడం కష్టసాధ్యమనే చెప్పాలి. అందిన ఎన్యుమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక కేంద్రాల్లో ముమ్మరంగా కసరత్తు కొనసాగుతుంది. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీకి చెందిన వారు ఎన్యుమరేషన్ పత్రాలను తిరిగి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. తమ స్వస్థలాల్లో ఓటు హక్కు ఉండేలా అక్కడే పత్రాలను ఇస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటువంటి వారి నుంచి ఆయా ప్రాంతాల్లో ఓటరు నంబర్ తీసుకొని ఆ సమాచారాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

## హిమాచల్ ప్రదేశ్ చంబా జిల్లాలో ఘోర ప్రమాదం

### ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి మృతి..




హిమాచల్ ప్రదేశ్: చంబా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు ప్రమాదవశాత్తూ లోయలో పడి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతిచెందారు. చనిపోయిన వారిలో ఏడాది వయసున్న చిన్నారి ఉండటం స్థానికుల హృదయాలను తీవ్రంగా కలచివేస్తోంది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి భరమౌర్–పఠాన్‌కోట్ రహదారి లహార్ సమీపంలో జరిగింది. చిన్నారి అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు బాధిత కుటుంబం పఠాన్‌కోట్‌కు కారులో బయలుదేరింది. చిన్నారి తల్లిదండ్రులు, తాతయ్య, అమ్మమ్మ కలిసి సోమవారం రాత్రి రోడ్డు మార్గాన బయలుదేరారు. అయితే, లహార్ సమీపానికి రాగానే కారు ప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు కచ్చితమైన కారణాన్ని అధికారులు ఇంకా నిర్ధారించనప్పటికీ.. కారు నడుపుతున్న వ్యక్తి నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. రాత్రి వేళ కావడంతో ప్రమాదాన్ని గుర్తించేందుకు చాలా సమయం పట్టింది. అనంతరం స్థానికుల సమాచారంతో పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశామని, కచ్చితమైన కారణాన్ని నిర్ధారించడానికి దర్యాప్తు కొనసాగుతోందని చంబా ఎస్పీ విజయ్ సక్లానీ తెలిపారు. అలాగే కొండ ప్రాంత రహదారులపై రాత్రివేళ, ప్రతికూల వాతావరణంలో అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని జిల్లా ప్రజలకు ఆయన సూచించారు.

## ప్రమాదానికి గురైన అమర్‌నాథ్ యాత్రికుల బస్సు

జమ్మూకశ్మీర్: గందర్‌బల్ జిల్లాలో మంగళవారం ఉదయం అమర్‌నాథ్ యాత్రికుల బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదవశాత్తూ బస్సు అదుపుతప్పి ఓ ఇంటిని ఢీకొట్టింది. ఈ ఘటనలో 39 మంది యాత్రికులు గాయపడ్డారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అమర్‌నాథ్ యాత్ర ముగించుకుని తిరిగి వస్తుండగా కంగన్‌లోని గనివాన్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. హరిగన్వాన్ మీదుగా ప్రయాణిస్తుండగా ఓ ప్రమాదకర మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పైనుంచి పక్కకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఓ ఇంటిని బలంగా ఢీకొట్టి బోల్తా పడింది.

# పిఠాపురం సమీక్షలో పవన్ ఏం చెప్పారంటే ?




పిఠాపురం పవన్ సొంత నియోజకవర్గం. ఆయన 2024 ఎన్నికల్లో అక్కడ నుంచి పోటీ చేసి గెలిచారు. అది కూడా బంపర్ మెజారిటీతో. దాంతో పిఠాపురం అభివృద్ధి కోసం పవన్ పట్టుదలగా పనిచేస్తున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా పిఠాపురం మీద ప్రత్యేకంగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధి విషయంలో అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఇక తాజాగా పిఠాపురం నియోజక వర్గం అభివృద్ధి పనుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పవన్ కళ్యాణ్ చెప్పడం విశేషం. అందుకోసం ప్రజల అవసరాలు వారి ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించడం విశేషం. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఏరియా ఆసుపత్రుల్లో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు రోగులకు అందుతున్న సేవలు 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పురోగతి తదితర అంశాలను పవన్ సమీక్షించారు. ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పిఠాపురంలోని ప్రధాన ఆలయాల్లో దేవాదాయ శాఖ సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100 భజన మందిరాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, స్థల సేకరణ, ఆలయ కమిటీల ఏర్పాటు తదితర అంశాల్లో ఉన్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో కారణంగా నీటి లభ్యత ఆధారంగా రైతులకు నీటి విడుదల క్యాలెండర్ రూపొందించి అందించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో వైపు చూస్తే పిఠాపురంలో అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించాలని పవన్ అధికారులను ఆదేశించడం విశేషం. నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా నిర్మించిన రోడ్ల నాణ్యత, నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకం విస్తరణ పనులని కూడా ఆయన సమీక్షించారు. పిఠాపురంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏకంగా 288 సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. అయితే క్షేత్రస్థాయికి వెళ్లి కొత్తగా నిర్మించిన రోడ్ల నాణ్యతను పరిశీలించాలనిఆదేశించారు. తాను త్వరలో చేపట్టబోయే పిఠాపురం పర్యటనలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టాలని పవన్ ఆదేశించారు. మొత్తం మీద పవన్ పిఠాపురం ప్రగతి మీద పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడమే కాకుండా అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. అలాగే దేశంలో నంబర్ వన్ గా పిఠాపురం ఉండాలని ఆయన కోరుతున్నారు.

## డీఎస్సీపై బహిరంగ చర్చకు రండి..

విశాఖపట్నం : వైసీపీ నేతలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ విసిరిన సవాల్‌ను వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలన్నారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని జగన్, వైసీపీకి ఛాలెంజ్ చేశారు. జగన్, ఆయన టీంకు బుద్ధి లేదని.. ప్రజలకు మంచి చేస్తున్నా కూడా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రి అయ్యాకే.. విద్యారంగంలో సంచలనాత్మక నిర్ణ యాలు తీసుకున్నారని.. పెనుమార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. లోకేశ్‌ను వైసీపీ నేతలు రాజీనామా చేయమనడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబాలను వైసీపీ నేతలు అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు మెండుగా వస్తున్నాయన్నారు.

## అది సాంకేతిక పొరపాటే

### ప్రధాని మోదీ వీడియోను బ్లాక్ చేయడంపై మెటా స్పందన..




'ప్రధాని మోదీ వీడియో విషయంలో పొరపాటు జరిగింది. సమస్యను గుర్తించిన వెంటనే దాన్ని పునరుద్ధరించాం. దీనికి చింతిస్తున్నాం' అని మెటా ప్రతినిధి పేర్కొన్నారు. ప్రధాని వీడియో కనిపించకుండా పోయిన తర్వాత కాసేపు.. 'చట్టపరమైన అభ్యర్థన మేరకు పరిమితం అయింది' అనే సందేశం కనిపించింది. అయితే, అది కూడా సాంకేతిక లోపం వల్లే జరిగిందని మెటా వివరణ ఇచ్చింది. ప్రస్తుతం వీడియోను పూర్తిగా పునరుద్ధరించామని, వినియోగదారులు యథావిధిగా వీక్షించవచ్చని సంస్థ తెలిపింది కాగా, ఆ వీడియోలో ప్రధానమంత్రి మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు . ముఖ్యంగా నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై తమ ప్రభుత్వ వైఖరిని వివరించారు. ఆ వీడియో అకస్మాత్తుగా కనిపించకుండా పోవడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. వీడియోను తొలగించడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. మెటాకు ఐటీ మంత్రిత్వ శాఖ సమన్లు జారీ చేసింది. తాజాగా ఆ వీడియో తొలగింపుపై మెటా వివరణ ఇచ్చింది.

## స్కైరూట్ వ్యవస్థాపకులతో ప్రధాని మోదీ భేటీ



ఢిల్లీ : భారత ప్రైవేట్ అంతరిక్ష రంగ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులు ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన ఆర్బిటల్–క్లాస్ రాకెట్ 'విక్రమ్–1' (ఎఆనెథ్ఉఎ–1) ను విజయవంతంగా ప్రయోగించిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులు పవన్ చందన, నాగ భరత్ డాకాలతో జరిగిన భేటీ అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'శ' ద్వారా తన సంతోషాన్ని పంచుకున్నారు. 'పవన్ చందన, నాగ భరత్ డాకాలతో అద్భుతమైన సంభాషణ జరిగింది' అని ప్రధాని పేర్కొన్నారు. ఈ చర్చలో విక్రమ్–1 రాకెట్ సాధించిన విజయం సహజంగానే ప్రధానాంశంగా నిలిచింది. దీంతో పాటు అంతరిక్ష రంగానికి సంబంధించిన మరికొన్ని ఆసక్తికరమైన అంశాలు కూడా చర్చకు వచ్చాయి.

## 'ప్రపంచ వేదికపై మరెన్నో విజయాలు సాధించాలి

### అజయ్‌కు పవన్ అభినందనలు




అమరావతి, జులై 28: కామన్వెల్త్ గేమ్స్–2026లో రజత పతకం సాధించిన వల్లూరి అజయ్ బాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలియజేశారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. గ్లాస్గోలో పురుషుల 79 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించి.. భారతదేశానికి మరో కీర్తిని తెచ్చిపెట్టిన అజయ్ బాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. స్వర్ణ పతకాన్ని అత్యంత స్వల్ప తేడాతో చేజార్చుకున్నా ఛాంపియన్‌గా నిలిచావని కొనియాడారు. అజయ్ బాబు ప్రదర్శన.. ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. అజయ్ బాబు.. విజయనగరం జిల్లా కీర్తిని ప్రపంచ వేదికపై చాటారని.. తండ్రి వల్లూరి శ్రీనివాసరావు క్రీడా వారసత్వాన్ని కొనసాగించారని పవన్ అన్నారు. భారతదేశానికి మరో గర్వకారణమైన విజయాన్ని అజయ్ అందించారన్నారు. తమ బిడ్డలలో ఒకరు భారత్‌కు కీర్తిని తెచ్చిపెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ఎంతో గర్వపడుతోందని అన్నారు. ప్రపంచ వేదికపై మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ.. అజయ్ బాబుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# కృష్ణవరం వద్ద ఏలేరు-గోదావరి అనుసంధాన సూయిస్ పనుల పరిశీలన



జగ్గంపేట జూలై 28 (జి ఎస్ బి వార్త) :: జి ఎస్ బి వార్త పోలవరం కాల్వ నుంచి గోదావరి నీటిని ఏలేరులోకి అనుసంధానించే సూయిస్ నిర్మాణ పనులను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మంగళవారం కిర్లంపూడి మండలం కృష్ణవరం వద్ద రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏలేరు–గోదావరి అనుసంధాన సూయిస్ నిర్మాణం ప్రారంభమైందని, అనంతరం వైసీపీ ప్రభుత్వం దానిని నిలిపివేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమయ్యాయని చెప్పారు. ఈ సూయిస్ ద్వారాజగ్గంపేట,పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో 53 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

# కామరాజు పేటలో 1900మంది మహిళలకు పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల



గోకవరం జూలై 28 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించారు. గ్రామంలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసి కట్టుగా జీవిస్తూ, మన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అనంతరం 1,900 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ మృతి



రాజమండ్రి జూలై 28 జి ఎస్ బి వార్త : రాజమండ్రి సమీపంలోని కాతేరు వద్ద ఉన్న తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు సోదరుడు, డైరెక్టర్ నున్న సురేష్ (52)రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు తిరుమలలో శ్రీవారి దర్శనం ముగించుకుని కారులో రాజమహేంద్రవరం వస్తుండగా బా పులపాడు మండలం బొమ్మలూరు వద్ద జాతీయ రహదారిపై క ల్ల వరు టో ల్ గెట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో ను న్న సురేష్ మృతి చెందగా, ఆయన బార్య విమల దేవి గాయాలతో బయటపడింది

# పోలవరం ప్రాజెక్టులో విషాదం.. ఇద్దరూ మృతి

## రెండో మృతదేహం లభ్యం



గోకవరంజూలై 28 జి ఎస్ బి వార్త : పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలోని గ్యాప్-2 డీ-వాటరింగ్ కెనాల్లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మెకానికల్ ఇంజినీర్ కోడూరు రవికాంత్ (34) మృతదేహం లభించిన సంగతి తెలిసిందే. ఎక్సావేటర్ ఆపరేటర్ టీ. నాగేశ్వరరావు(47) కోసం గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టగా, సోమవారం రాత్రి సుమారు 2 గంటలకు వెలుపులకు తీశారు. మృతిదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

# పేరవరం పిరమిడ్ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రివర్యులు కందుల దుర్గేష్

ఆత్రేయపురం (జిఎస్బి వార్త) జూలై 28 : ఆత్రేయపురం మండలం పేరవరం శ్రీ వశిష్ట గౌతమి పిరమిడ్ ధ్యానం మందిరాన్ని వీక్షించిన పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ , వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు , కూటమి నాయకులు, ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# జులై 29న రాజమండ్రిలో జాబ్ మేళా..!





గోకవరం జులై 28 జి ఎస్ బి వార్త : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రిలోని జిల్లా ఉపాధి కార్యాలయం ప్రాంగణంలో జులై 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష మంగళవారం తెలిపారు. ఈ మేళాలో ప్రముఖ కంపెనీలలో పలు పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 – 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులన్నారు

# ఖరీఫ్ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (PMFBY)- పంటల భీమా - రైతులకు అభయం



గోకవరంజూలై 28 జి ఎస్ బి వార్త : మండలం లో వరి పంట నాటిన స్వంత రైతులు కౌలు రైతులు వెంటనే ఎకరానికి 570/- రూపాయలు ప్రీమియం కట్టి ఈ పంట నమోదు సర్టిఫికెట్ రైతు సేవా కేంద్ర సిబ్బంది నుండి తీసుకుని మీ – సేవా కేంద్రాలు లో మీ పొలం పాస్ పుస్తకం ఆధార్ ఆధార్ తో లింక్ అయ్యిన మొబైల్ నెంబరు ఈ పంట సర్టిఫికెట్ తీసుకుని ప్రీమియం కట్టుకోవాలి. ఈ సంవత్సరం ఎల్నినో ఉండడం వల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. కాబట్టి రైతులందరూ వెంటనే ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. మినుము పంట నాటె రైతులకు అయితే 300/- రూపాయలు ఎకరానికి కట్టుకోవాలి. మినుము పంట గడువు 31/7/26 తో ముగుస్తుంది. మరిన్ని వివరాలు కు మీ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు APAIMS (Andhra Pradesh Agriculture Information & Management System) ద్వారా ఎరువుల సరఫరా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీమతి పి రాజ రాజేశ్వరి తెలిపారు. ఖరీఫ్-2025 ఈ–క్రాప్ వివరాలు మరియు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సిఫారసు చేసిన ఎరువుల మోతాదుల ఆధారంగా రైతులకు యూరియా, డీఏపీ తదితర ఎరువులు అందజేయబడుతున్నాయని తెలిపారు. గత సీజన్‌లలో మాదిరిగా ఎరువుల టోకెన్ల కోసం రైతులు రైతు సేవా కేంద్రాలను ప్రత్యేకంగా సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాల వారీగా నమోదైన ఈ–క్రాప్ వివరాలను APAIMS యాప్‌తో అనుసంధానం చేయడం ద్వారా రైతుల అర్హత వివరాలు నేరుగా వ్యవస్థలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రస్తుత సాగు పరిస్థితులకు అనుగుణంగా వాస్తవ సాగుదారుల పేరు, సాగు విస్తీర్ణం, పంట వివరాలు తదితర అంశాలను సవరించేందుకు గ్రామ వ్యవసాయ / ఉద్యాన వన సహాయకులకు (Agriculture/ హార్టికల్చర్ Assistants) ప్రత్యేక అవకాశం కల్పించినట్లు తెలిపారు. దీంతో భూమిని ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులు, కొత్తగా కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్న కౌలుదారులు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందగలరని చెప్పారు. ఈ వివరాలు మండలంలోని ప్రైవేట్ ఎరువుల డీలర్లు, పీఏసీఎస్ కేంద్రాలు మరియు రైతు సేవా కేంద్రాల లాగిన్ లో అందుబాటులో ఉండటంతో, రైతులు తమకు అవసరమైన ఎరువులను సులభంగా పొందవచ్చన్నారు. ప్రస్తుతం మండలంలో ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతోందని. రైతుల సౌకర్యార్థం ఏ ఏ డీలర్ వద్ద ఎంత పరిమాణంలో ఎరువులు ఉన్నాయన్న వివరాలు ఎప్పటికప్పుడు ాఖ ల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు సేవా కేంద్ర సిబ్బంది తన పరిధి లోని రైతులకు ఎరువులు అందేలా చూసే బాధ్యత తీసుకుంటారు అని్ూ్రాూ×మీా విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అర్హులైన రైతులకు సకాలంలో, సరైన పరిమాణ ,అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు

# పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు 10 వేలు పెంచకపోతే జూలై 30 ఛలో విజయవాడ. – డివైఎఫ్ఐ





కాకినాడ సిటీ జూలై 28 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన 11,639 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని లేని పక్షంలో నిరుద్యోగులంతా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ నిర్వహిస్తాం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న హెచ్చరించారు. మంగళవారం కాకినాడలో నిరుద్యోగులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రోడ్డు పైనే బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగ యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఖాళీలతో సంబంధం లేకుండా, నిరుద్యోగులతో సంబంధం లేకుండా కేవలం 2500 పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. కనీసం పది వేల పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 7 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేనందున అర్హత వయస్సు 35 సం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో 19,999 ఖాళీలు ఉన్నాయని అసెంబ్లీలో హోంశాఖమంత్రి అనిత ప్రకటించడం జరిగిందని, కానీ 11,639 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతిని బోర్డు కోరడం జరిగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో జాబ్ లే లేవన్నారు. నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ఏమో డిగ్రీ, పిజీలు చదివిన వారికి ఒక్క ఉద్యోగం లేదని కానీ ఇంటర్ ఫేయిల్ అయినా వారు ముడు, నాలుగు శాఖలకు మంత్రులుగా ఉన్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల పై ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉపాధి ముసుగులో లక్షల ఎకరాల ప్రభుత్వ, రైతుల భూములను పెద్ద పెద్ద కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెట్టి కమిషన్లు కక్కుర్తి పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం. ఇప్పటికే అనేక జిల్లాలో ఉద్యమం ప్రారంభం అయిందని రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పోస్టులు పెంచకపోతే జూలై 30 ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూరిబాబు, డివైఎఫ్ఐ నాయకులు టి. రాజా, వాసు, ఆదర్శ కార్తిక్, రాజు, రామకృష్ణ, నాగేంద్ర నిరుద్యోగ అభ్యర్థులు అంజిబాబు, ప్రదీప్, కార్తీక్, వీరేంద్ర, కృష్ణకుమారి, అమృతవల్లి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళం



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 28 : రావులపాలెం వాస్తవ్యులు శ్రీ శ్రీనివాస వెంచర్స్ వారు మరియు వారి కుటుంబ సభ్యులు ? 100015/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్



పెద్దాపురం, జూలై 28, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మహారాణి కళాశాల ప్రాంగణంలో "అమరావతి ఛాంపియన్‌షిప్--2026"లో భాగంగా పెద్దాపురం డివిజన్ లో నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలను మంగళవారం డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 17 నుంచి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడాకారులతో పరిచయం చేసుకుని పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి మాట్లాడుతూ, యువత జీవితంలో విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక ధైర్యం, క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు విజయ వంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఅమరావతి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ డిఎస్డిఓ సతీష్ కుమార్ పెద్దాపురం నియోజకవర్గ పోర్షన్ గేమ్స్ ఇంచార్జ్ కే సుబ్రహ్మణ్యేశ్వర రావు, పెద్దాపురం డివైఓ ప్రభాకర్ శర్మ, పాఠశాలలో పనిచేసిన వ్యాయామఉ పాధ్యాయులు క్రీడాశాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# "మెగా వాటర్ ప్రాజెక్ట్" పైప్లైన్ పనులకు శ్రీకారం



సామర్లకోట, జూలై 28, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో "మెగా వాటర్ ప్రాజెక్ట్" పైప్ లైన్ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో 2.0 ప్రాజెక్టులో భాగంగారూ. 38 కోట్లుతో పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బలుసు వాసు, స్థానిక నేతలు పైప్లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప సహకారంతో సామర్లకోట పట్టణ సమగ్ర అభివృద్ధికొనసాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పైప్ లైన్ పనులకు గానూ జేసిబి తో తుప్పలు తొలగించి కాలువలు తవ్వే పనులను ప్రారభించారు.

# గర్భిణీ మహిళకు రైల్వే స్టేషన్లో అత్యవసర వైద్య సేవలు

సామర్లకోట, జూలై 28, జి ఎస్ బి వార్త : హౌరా ఎక్స్ప్రెస్ రైలు లో ప్రయాణం చేస్తున్న ఒక గర్భిణీ రాజముండ్రి దాటిన వెంటనే కడుపు నొప్పికి గురి కావటంతో తోటి ప్రయాణికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. రైలు సామర్లకోట స్టేషన్ చేరేసరికి ఆర్పిఎఫ్ సిబ్బంది అధికారులు, వైద్యులు సిద్ధంగా ఉండి, ఆమహిళకు అత్యవసర వైద్య సేవలను అందించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి ఆమెను తరలించగా కొద్దిసేపటికే ఆ మహిళ కోలుకోవటంతో ప్రజలు ప్రయాణికులు, బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఆర్పీఎఫ్ సిబ్బంది సేవల పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.



## జీవన ఎరువులు వినియోగించాలి : ఏవో మురళీధర్



సామర్లకోట, జూలై 28, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణం లోని మదుగులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ వంగపండు మురళీధర్ పాల్గొని రైతులకు జీవన ఎరువుల వినియోగం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ-పంట నమోదు ఫార్మర్ ఈకెవైసీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులైన అజోస్పిరిల్లం, పీఎస్బీ, కేఆర్బీలను సూచించిన మోతాదులో పశువుల ఎరువుతో కలిపి వినియోగించడం ద్వారా పంటలకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం అందుబాటులోకి వచ్చి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. జీవన ఎరువులను రసాయన ఎరువులు లేదా పురుగుమందులతో కలపరాదని, వాటిని పొలంలో వేసిన అనంతరం కనీసం వారం రోజుల వరకు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకూడదని రైతులకు సూచించారు. వరి పంటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నమోదు చేసుకునేందుకు 2026 ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు. వరి పంటకు ఎకరానికి రూ.760 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, కరువు, అధిక వర్షాలు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలకు బీమా ద్వారా ఆర్థిక రక్షణ లభిస్తుందని వివరించారు. పంట రుణం తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకులు లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా, రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్ బాబు, వల్లూరి శివశంకర్ (దొరబాబు), వ్యవసాయ విస్తరణ అధికారులు కమల, రూప, విఏఏ లు రమణ, అభిషేక్, భవిత, ఎంపీఇఓ లు సుజాత, శేఖర్, రైతులు పాలకుర్తి రామకృష్ణ, యార్లగడ్డ బాపినీడు, మట్లపర్తి శ్రీను, ముత్యాల వెంకట చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి సత్వర చర్యలు



సామర్లకోట, జూలై 28, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలోని 11వ వార్డులో రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. కనీస రోడ్డు కూడా లేని పరిస్థితి అక్కడ నెలకొని ఉందని నాయకులు నమ్మి శ్రీనివాస్, మహిళలు శ్రీకాంత్ కు తెలిపారు. దానితో ఎమ్మెల్యే చినరాజప్ప, మున్సిపల్ అధికారుల సహకారంతో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని శ్రీకాంత్ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.

## మరిడమ్మ ఆలయంలో చండీయాగ పూజలు



పెద్దాపురం, జూలై 28, జి ఎస్ బి వార్త : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో చండీయాగ పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆషాడ మాస పూజల్లో భాగంగా పౌర్ణమి సందర్భంగా లోక కళ్యాణార్థం ఈ చండీహోమ పూజలు చేపట్టినట్టు ఆలయ అధికారి చెప్పారు. ఆలయ వేద పండితులు నిర్వహించిన పూజల్లో పట్టణ ప్రముఖులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## "ప్రజల ప్రయోజనం మే పార్టీ ప్రయోజనం" దివ్యంగనేత కామ్రేడ్ చారుముజాందర్.

గోకవరం జూలై 28 జి ఎస్ బి వార్త : ఈరోజు అమరవీరుల వర్ధంతి సందర్భంగా చారుముజాందర్ 54 వ వర్ధంతి సభ మల్లవరం లో జరిగింది. దీనికి సిపిఐ యం యల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారావు హాజరుఅయ్యారు. సిపిఐ యం యల్ పార్టీ నిర్మాత చారుబాబు కమ్యూనిస్టు సిద్ధాంతం ని విప్లవకరించారు. పేదలకు రాజ్యదికారం వచ్చినప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్ర మని ఆయన సిద్దంతకరించారు. ఆయన పిలువు స్ఫూర్తితో దేశవ్యాప్తం గా విప్లవలు విస్తారించారు. విప్లవ పార్టీలు కు ఆద్యుడు ఆయన అని అన్నారు. ఇప్పటికి ఆయన చెప్పినదే ఈ కాలంనికి వర్తిస్తుంది అని అన్నారు ఈ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏగుపాటి అర్జునర్రావు జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు మల్లవరం సంఘం అద్యక్షులు దిమ్మత అప్పారావు, వీరబత్తుల లోవరాజు, కాపారపు వేంకటేష్, సిద్దాబత్తుల అప్పారావు, వీరబత్తల చిన్న అబ్బు, నలమాటి సన్యాసిర్రావు తదితరులు



## శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న కంబాల..

**రూ.13 లక్షలతో నిర్మించిన నూతన ఆలయ షెడ్ ప్రారంభం..**



కోరుకొండ జూలై 28 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో మంగళవారం ప్రారంభమైన, గ్రామదేవత శ్రీ మాతృశ్రీ మోదకొండమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, హరతులతో స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు అందజేసిన రూ.13 లక్షలు విరాళంతో కమిటీ సభ్యులు నూతనంగా నిర్మించిన ఆలయ షేడ్ ను ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం జాతర మహోత్సవాలు సందర్భంగా గ్రామ మహిళలు ఎత్తుకున్న బోనాలు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. జాతర మహోత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, గ్రామదేవతల పట్ల ప్రజలకు ఉన్న భక్తి, విశ్వాసానికి ఈ వేడుకలు నిదర్శనమన్నారు. శ్రీరంగపట్నం తన సొంత కుటుంబం లాంటిదని, గ్రామంలో ప్రతి ఆలయానికి కూడా లక్షల్లో విరాళాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ ను కలిసిన అనపర్తి పారిశ్రామికవేత్తల బృందం



అనపర్తి జులై 28 ( జి ఎస్ బి వార్త) : అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సత్తి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తల బృందం ఆంధ్ర రాష్ట్ర ముద్దుబిడ్డ, గోవా గవర్నర్ అశోక గజపతిరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా నిస్వార్ధ సేవల ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం గవర్నర్ అశోక్ గజపతిరాజు చేసిన కృషిని వారు ప్రశంసించారు. గోవా మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లోని పర్యటక రంగం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కేంద్రమంత్రి హయాంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ కి అశోక్ గజపతి రాజు అందించిన కృషి ఫలితంగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడుతుందని సత్తి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. పారిశ్రామికవేత్తలు కర్రి అప్పారెడ్డి, రాజేష్, కోటేశ్వరరావు, కర్రీ సుధాకర్ రెడ్డి తదితరులు గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వీరికి రాజ్ భవనంలో ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

## తొమ్మిదవ రోజుకు చేరిన దస్తావేజులేఖర్ల పెన్డౌన్



కోరుకొండ జూలై 28 (జి ఎస్ బి వార్త) : దస్తవేజు లేఖర్లు చేస్తున్నటువంటి పెన్డౌన్ కార్యక్రమం మంగళవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 369 ను రద్దు కోరుతూ రిజిస్ట్రేషన్ లను ప్రైవేటీకరణను నిరసిస్తూ దస్తావేజులేఖర్లు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పెన్డౌన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పెదపాటి భీమరాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్ అంగీకరించాలన్నారు. దస్తావేజులేఖర్ల పొట్ట కొట్టే ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని భీమరాజు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని లేబర్ ఆఫీసర్కు వినతి పత్రం

గోకవరం జూలై 28 జి ఎస్ బి వార్త : రాజమండ్రి కార్మిక శాఖ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ కిషోర్ గారు అండ్ శేఖర్ గారికిజిల్లా కార్మిక నాయకులు కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు జిల్లా వైఎస్ఆర్సిపి టి యు సి జనరల్ సెక్రెటరీ జాలెంరాజమండ్రి కార్మిక శాఖ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ కిషోర్ గారు అండ్ శేఖర్ గారికిజిల్లా కార్మిక నాయకులు కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు జిల్లా వైఎస్ఆర్సిపి టి యు సి జనరల్ సెక్రెటరీ జాలెం రాము రాముకార్మికుల క్లెయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా కార్మికుల ఆధార్ అన్లైన్ అ వ్వాలని జిల్లా వైఎస్ఆర్సిపి టి య సి జనరల్ సెక్రెటరీ జాలము రాము కార్మిక శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు




## కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 28 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎండోమెంట్స్ టెక్నికల్ అడ్వైజర్ సుబ్బారావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వకుళామాత అన్నదాన భవనం, కోనేరు అభివృద్ధి పనులు, మాడ వీధులు, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రదేశం, భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న టాయిలెట్లు, రథశాల నిర్మాణం, శ్రీనివాసం భవనం నిర్మాణ పనులు, ఆర్టీసీ బస్టాండ్తో పాటు శనివారాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ చీఫ్ ప్లానింగ్ అధికారుల తో సమీక్ష



ఐ. పోలవరం జులై 29( జియస్ బి వార్త) ఫ మురమళ్ళ శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లు మరియు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ మధ్య ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టులను వర్కులను సమీక్షించారు అదేవిధంగా ఇంకా నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టు లు ప్రభుత్వంతో మాట్లాడి సాధించుకోవాల్సిన ప్రాజెక్టులపై అధికారులతో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు చర్చించారు.

## ఆలయ పునః నిర్మాణానికి లక్ష విరాళం



ఐ. పోలవరం జులై 29( జియస్ బి వార్త)మురమళ్ల: నిత్య కళ్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి ఒక భక్తుడు భారీ విరాళం అందించారు. మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీ టి. పున్నయ్య కుటుంబ సభ్యులు రు లక్ష విరాళం ఆదివారం ఆలయ అధికారులకు అందజేశారు. శ్రీ స్వామి వారి ఆలయ పునః నిర్మాణం స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ దాట్ల సుబ్బరాజు వారి పర్యవేక్షణలో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్మాణానికి విరాళాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. గర్భాలయ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రూ లక్ష లేదా ఆపై విరాళం అందించే దాత పేరు శిలాఫలకం పై వేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, పర్యవేక్షణ అధికారి కతారి శ్రీనివాస రాజు స్వామి శేష వస్త్రం, చిత్ర పటం, ప్రసాదం అందించి సత్కరించారు. చైర్మన్, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ అభినందించారు.

## పద్మాపురం పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు**



అరకు లోయ, జూలై 28 : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలంలోని పద్మాపురం పంచాయతీలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, అరకు వ్యాలీ పరిశీలకులు శ్రీ కుడుపూడి సత్తిబాబు గారు అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొన్ను దొర గారు, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వరరావు గారు, అరకు మార్కెట్ చైర్మన్ బి.బి. లక్ష్మీ గారు, రాష్ట్ర కనీస వేతన సంఘం డైరెక్టర్ టి. సుబ్బారావు, బూత్ ఇంచార్జీ రాణి గారితో కలిసి "ఇంటింటికి తెలుగుదేశం" (డోర్ టు డోర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అలాగే రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, పార్టీపై ప్రజలు చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి : వైయస్సార్‌సీపీ డిమాండ్




కాకినాడ సిటీ జూలై 28 జి ఎస్ బి వార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా పర్యవేక్షణలో కాకినాడ జిల్లాలో వైయస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలోమెగా డీఎస్సీపై భారీ నిరసన ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీ డి కన్వర్షన్ నుండి నుండి ప్రారంభమై బాలా చెరువువరకు భారీ ఎత్తున సాగింది. అనంతరం ధర్నా నిర్వహించి, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు తోట రాంజీ మాట్లాడుతూ మెగా డీఎస్సీ పై జరిగిన అవకతవకలకు నిరుద్యోగ భృతి అమలు చెయ్యని కారణంగా బస్తీ జీవన విద్యా జీవన విడుదల చేయకుండా హరా కొర అమ్మ ఒడి వేసి అభివృద్ధి అభివృద్ధి అంటూ అప్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల్లో ముంచేసి పథకాలు ఏమీ అమలు చేయకుండా ఈరోజు తండ్రి కొడుకులు ఇద్దరు కూటమి ప్రభుత్వం పెద్దలతో కలిసి కబుర్లు చెప్తున్నారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఢిల్లీ కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి కొమ్ములు విరిచి రోజు అలసిపోయిన రెట్టింపు ఉత్సాహంతో నిరసన తెలియజేస్తు కేంద్ర విద్యా శాఖ మంత్రి చేత రాజీనామా చేయించిన ప్రతి యువతకు విద్యార్థులకు విద్యార్థిని తల్లిదండ్రులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. పి ఎల్ ఎఫ్ అనే సర్వే ప్రకాం దేశవ్యాప్తంగా సర్వే చేస్తే 15 నుంచి 29 సంవత్సరాల వరకు ఉన్న యువత విద్యార్థులు 4.2% ఉన్నారు దానిని రాష్ట్రాలవారీగా విడగొడితే ఆంధ్రప్రదేశ్ కి 16. 2% చూపిస్తుంది దీన్నిబట్టి ఐదు కోట్ల మంది జనాభాలో 80 లక్షల మంది నిరుద్యోగులే ఉన్నారు. బంగ్లాదేశ్ కన్నా దారుణంగా ఉంది జగన్ గారు ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ని మరో శ్రీలంక చేస్తున్నారు అనే కూటమి పెద్దలు ఈరోజు మీ విధానాలకి ఏ లంక అవుతుందో సమాధానం చెప్పండి ఈ సందర్భంగా రాగిరెడ్డి అరుణ్ కుమార్ ( బన్నీ) మాట్లాడుతూడీఎస్సీ వ్యవహారానికి వస్తే 16 వేల ఉద్యోగాలకి 3 లక్షల ముప్పై ఆరు వేల మంది పోటీ పడితే అందులో మూడు లక్షల ఇరవై వేలమంది మిగిలిపోయారు ఈ 16 వేల ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోట అనే ముసుగులో జీవో తీసుకువచ్చి అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చి అంటే గోల్డ్ మెడలు వచ్చిన వాళ్ళకి ఉద్యోగాలు లేవు వీళ్ళ దగ్గర అదే స్పోర్ట్స్ లో పార్టిసిపేట్ చేసాము అని సర్టిఫికెట్ ఉన్న వాళ్ళకి ఉద్యోగాలు వచ్చాయి ఉద్యోగం 20 లక్షలు 30 లక్షలు అమ్ముకున్నారు వీటన్నిటిమీద తక్షణమే సి.బి.ఐ విచారణ జరిపించి దానికి బాధ్యులైన వారి తోపాటు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు కూడా చిత్తశుద్ధి ఉంటే సిబిఐ ఎంక్వయిరీకి సిద్ధమై ఉండాలని లేదా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతుని నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఎమ్ రాజబాబు. పిఠాపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దాసం వెంకటేష్. పెద్దాపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వీరం రెడ్డి నాని. ప్రత్తిపాడు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు సకురు గుర్రాజు. రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ ఎం.జి.కె కిషోర్ హేమంత్. తుని ఎం దొరబాబు. పిఠాపురం ఉలవల భూషణం. పిఠాపురం కరణం భాను. పెద్దాపురం యువజన విభాగం జిల్లా సభ్యులు మరియు మండల సభ్యులు పాల్గొన్నారు

## రైతులు ఆందోళన చెందవద్దు..

**ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం**

**పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటి విడుదలకు అధికారులు నిర్ణయం**

**'ప్రత్యేక సాగునీటి సలహా మండలి' సమావేశంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



కాకినాడ సిటీ జూలై 28 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఎకరాకు, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రత్యేక సాగునీటి సలహా మండలి' సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా, కాకినాడ జిల్లాలో ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో సాగునీటి సరఫరాలో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా ఇరిగేషన్ అధికారులతో నిరంతరం చర్చించడం జరిగిందన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ చొరవతో సాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారంగా ఏలేరు ప్రాజెక్టు నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించినట్లు ఎంపీ వెల్లడించారు. ఈ నిర్ణయంతో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు చేపడతామని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి నిర్వహణ చర్యలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించామని, దీనికి సంబంధించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమర్పిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది తీవ్ర వర్షపాతం లోటు నమోదైందని, కాకినాడ జిల్లాలో సాగునీటి అవసరాలకు 14 టీఎంసీల నీరు అవసరముండగా ప్రస్తుతం కేవలం 8.2 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని ఎంపీ వివరించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రతి గ్రామంలో అధికారులు, రైతులు, లస్కర్లతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులందరూ పంటల బీమా చేయించుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు ఇస్తున్నారని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## "పేదలందరికీ ఇళ్లు"పథకం అమలుపై సమీక్ష



పెద్దాపురం, జూలై 28, జి ఎస్ బి వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "పేదలందరికీ ఇళ్ళు" పథకం పై పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అధికారులకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "పేదలందరికీ ఇల్లు" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై ఎమ్మెల్యే అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, లబ్ధిదారులుఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ అంశాలపై వారం రోజులలోపు పూర్తి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సంయుక్తంగా లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలు, లోటుపాట్లను నమోదు చేసి నివేదిక అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజన్ రెవెన్యూ అధికారి పి. కృష్ణమూర్తి, తహసీల్దార్లు శ్రీనివాసరావు, కె చంద్ర శేఖర రెడ్డి, ఎంపీడీవోలు కెవి సూర్యనారాయణ, కె హిమ మహేశ్వరి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నాయకులు నూనె రామారావు, మొయిళ్ల కృష్ణమూర్తి, ముసిరెడ్డి శ్రీరాములు, రేలంగి వెంకటరావు, హౌసింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండపంలో ఉచిత మెగా వైద్య శిభిరం

**పదిలం బెన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 28 : శంఖవరం మండలం మండపం గ్రామంలో తుని శ్రీనివాస ఇండోస్ హాస్పిటల్ మరియు "రూరల్ హెల్త్ కేర్ ప్రోవైడర్స్" రాష్ట్ర అధ్యక్షులు పదిలం బెన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. రూరల్ హెల్త్ కేర్ ప్రోవైడర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి షేక్ ఆశిక్,శ్రీనివాస ఇండోస్ హాస్పిటల్ మేనేజర్ సుధీర్, పి ఆర్ ఓ విజయ్ పర్యవేక్షణ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో శ్రీనివాస ఇండోస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సతీష్,డాక్టర్ ఆర్ వి వెంకట త్రినాథ్, డాక్టర్ ఏజేఎస్ఎస్ ప్రసన్నలు స్థానిక గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి 200 మందికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పదిలం బెన్నబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలాతి. ప్రసాద్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లంక గంగాధరం,కాకినాడ జిల్లా అధ్యక్షులు చందక. శంకర్ మరియు పదులపర్తి రమేష్, చాగంటి అప్పారావు,అమ్మాజీ, అచ్యుతమణి,రాజాన రాజేష్, వీరబాబు తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని తమ అమూల్యమైన సేవలను అందజేశారు.

## బీజేపీ ఏపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా నవాబ్ షేక్ సర్ధార్ హుస్సేన్ బాధ్యతల స్వీకరణ.



కాకినాడ సిటీ జూలై జి ఎస్ బి వార్త : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్ర కార్యాలయం, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ చేతుల మీదుగా, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా ఆధ్వర్యంలో నవాబ్ షేక్ సర్ధార్ హుస్సేన్ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాకినాడ నుండి వేలాది మంది ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఆయన స్వగ్రామమైన పెద్దాడ మీదుగా కొనసాగింది. అక్కడ తన తల్లి మరియు అత్తగారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ర్యాలీ ఆయన స్వగ్రామమైన రాజుపాలెం చేరుకోగా, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వేలాది మంది ప్రజలు పాల్గొన్న ఈ భారీ ర్యాలీ విజయవంతంగా కొనసాగింది. అనంతరం రాజుపాలెంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నవాబ్ షేక్ సర్ధార్ హుస్సేన్ మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, మైనారిటీ వర్గాల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా భారీ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు

**రాజమహేంద్రవరం, జూలై 28 :** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అటవీ , వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో జరిగింది. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి శ్రీలక్ష్మి యార్లగడ్డ మాట్లాడుతూ నీరు, గాలి, నేల, అడవులు వంటి సహజ వనరుల సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. వాతావరణ మార్పులు, భూతాపం, అటవీ నిర్మూలన వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. ఆరోగ్యకరమైన సమాజం, స్థిరమైన భవిష్యత్తు కోసం పరిశుభ్రమైన పర్యావరణం అత్యవసరమని పేర్కొన్నారు. నీటి కాలుష్య నివారణ, చెట్ల నాటకం, కంపోస్టింగ్ ద్వారా సేంద్రీయ కూరగాయల సాగు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వి. ప్రభాకర రావు, ప్రకృతి వ్యవసాయ శాఖ డి పి ఎమ్ బి. తాతరావు , సచివాలయం వార్డు సెక్రెటరీలు, లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సెల్సు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116/- విరాళం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 28 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాట్రేనికోన వాస్తవ్యులు రూ. 1,00,116/- విరాళమును దేవస్థానం అధికారికి గణపతికి అందజేసారు. గ్రంధి నాగేశ్వరరావు ఈ విరాళం అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో గ్రంధి సోమరాజు, రత్న మాణిక్యాంబ పేరుమీద ఆషాడ శుద్ధ చవితి రోజున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను గణపతి అభినందించి, సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు.

## డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన - ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ఐ. పోలవరం జులై 28 ( జియస్ బి వార్త) : ఐ. పోలవరం మండలం, మురమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని 142 బూత్‌లలో నిర్వహించిన "కూటమి ప్రభుత్వం -- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి -- సంక్షేమం" డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముమ్మిడివరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి చేస్తోందని తెలిపారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, ముమ్మిడివరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , ఐ. పోలవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు , స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## పావలా శ్యామల మృతికి సకల కళా సమాఖ్య సంతాపం...



సామర్లకోట, జూలై 28, జి ఎస్ బి వార్త : ప్రముఖ రంగస్థలం నటి, సినీనటి పావలా శ్యామల మృతికి సామర్లకోట సకల కళా సమాఖ్య నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. శ్యామల మృతి పట్ల వారు సానుభూతిని వ్యక్తం చేస్తూ ప్రముఖ నటుడు, రచయిత, దర్శకులు కేబి ఆనంద్ తోపాటు, సమాఖ్య అధ్యక్షులు బడుగు సీతారామరాజు (బాబి ) తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా దర్శకులు ఆనంద మాట్లాడుతూ ఆర్. నారాయణమూర్తి దర్శకత్వంలో నిర్మించిన దండోరా, చీమలదండు చిత్రాలలో పావలా శ్యామల తో పాటు నటించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆమె మృతి తీరని లోటును తెలుపుతూ సకల కళా సమైక్య నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఆకుకూరలతో రక్తహీనత మెరుగుపడుతుంది..




**రాజమహేంద్రవరం, జూలై 28:** ఆకు కూరలు, మాంసకృత్తులు వంటి ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత మెరుగుపడుతుందని డా. లక్ష్మీ మృదుల (గైనకాలజిస్ట్) తెలిపారు. మంగళవారం తూర్పు గోదావరి జిల్లా నామవరం సాటిలైట్ సిటి సచివాలయం -1 వద్ద రాజమహేంద్రవరం వేద హాస్పిటల్స్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో పేషెంట్లను ఉద్దేశించి డా. లక్ష్మి మృదుల మాట్లాడుతూ ఆడవాళ్ళలో వివిధ వయసుల్లో వచ్చే రుతుక్రమ సమస్యలు గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, ఎటువంటి టైమ్ లో డాక్టర్ ని సంప్రదించాలి అనే దాని గురించి వివరించారు. ఐరన్ లోపం అనీమియా గురించి ఐరన్ మాత్రలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి చెప్పారు. అలాగే ఆడవాళ్లలో గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, హ్యూం టీకా గురించి వివరించారు. వేద హాస్పిటల్ వారు నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి 70 మంది పేషెంట్ లు హాజరయ్యారు. ఈ శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన అభివృధి సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన, పెద్దలు మెరుగుమెల్లి సత్యనారాయణ, టి.వి. రావు, కోరిపిల్లి నాగేశ్వరరావు, నామవరం సెక్రటరీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. వేద హాస్పిటల్ సిబ్బంది సేవలు అందించారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## నా ఇష్టమైన ప్రదేశానికి మళ్లీ వచ్చేశా.. రకుల్ ప్రీత్ సింగ్ ఎమోషనల్ పోస్ట్!




టాలీవుడ్‌లో ఎన్నో హిట్ చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్. ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చే ఈ భామ, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాయల్ బ్లూ స్పోర్ట్స్ బ్రా, కంప్రెషన్ లెగ్గింగ్స్‌లో అదిరిపోయే వర్కవుట్ పిక్స్ షేర్ చేశారు. దాదాపు ఏడాదిన్నర క్రితం వర్కవుట్ సమయంలో తీవ్ర గాయానికి గురై జిమ్‌కు దూరమైన రకుల్, మళ్లీ జిమ్‌లో అడుగుపెట్టిన సందర్భంగా సుదీర్ఘమైన ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నారు. ఆ వివరాలు ఇలా వున్నాయి. తన గాయం, రికవరీ ప్రయాణం గురించి పంచుకుంటూ.. "ప్రతి ఒక్కరి జీవితంలో ఊహించని అధ్యాయాలు ఉంటాయి. నా విషయంలో అది ఒక గాయం రూపంలో వచ్చింది. రోజురోజుకూ నా శరీరాన్ని దృఢంగా మార్చుకోవాలనుకుంటున్న సమయంలో ఒక గాయం నన్ను పూర్తిగా ఆపేసింది. కేవలం నొప్పే కాదు, నా జీవితంలో ఎంతో కీలకమైన జిమ్‌కు దూరమవ్వడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. ఇక జిమ్ అంటే కేవలం వర్కవుట్ చేసే ప్రదేశం మాత్రమే కాదు, నా మైండ్‌ను క్లియర్ చేసుకునే ప్రశాంతమైన చోటు" అని రకుల్ ఎమోషనల్ అయ్యారు. గాయం నుంచి కోలుకునే క్రమంలో తానెంతో నిరాశకు గురయ్యానని, కానీ శరీరం కోలుకోవడానికి సమయం పడుతుందని అర్థం చేసుకున్నానని రకుల్ తెలిపారు. "వర్కవుట్స్ నేర్పని అనేక విషయాలను నా రికవరీ సమయం నేర్పించింది. ఇక మనసుకు ఎంత వేగంగా వెళ్లాలని ఉన్నా ఓపిక పట్టడం నేర్చుకున్నాను. బలం అనేది కేవలం భారీ బరువులు ఎత్తడంలోనే ఉండదు, ఒక్కోసారి శరీరం కోరుకునే విశ్రాంతిని ఇవ్వడంలోనూ ఉంటుందని గ్రహించాను. చిన్న చిన్న మార్పులనే విజయాలుగా భావించడం మొదలుపెట్టాను" అని రాసుకొచ్చారు. నా ఇంటికి తిరిగొచ్చినట్టుంది: జిమ్‌లోకి మళ్లీ అడుగుపెట్టిన అనుభూతిని వివరిస్తూ.. "దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి అడుగుపెట్టడం చాలా సుపరిచితంగా, సుదీర్ఘ ప్రయాణం తర్వాత సొంత ఇంటికి తిరిగొచ్చినట్టుగా ఉంది. అయితే ఐదేళ్ల క్రితం జిమ్ బయటకు వెళ్లిన రకుల్, ఇప్పటి రకుల్ ఒకరు కారు. సరికొత్త అనుభవాలు, పాఠాలతో కొత్త దృక్పథంతో మళ్లీ ప్రయాణం మొదలుపెడుతున్నాను. ఇక పాత రకుల్‌ను నేనేమీ ఛేజ్ చేయడం లేదు.. ఆ చాప్టర్ ముగిసింది. ఒక బలమైన ఆలోచనతో మళ్లీ కొత్తగా మొదలుపెడుతున్నాను" అని రకుల్ స్పష్టం చేశారు. చేతినిండా పాన్-ఇండియా ప్రాజెక్టులు: ఒకవైపు ఫిట్‌నెస్‌పై దృష్టి సారిస్తూనే మరోవైపు భారీ ప్రాజెక్టులతో రకుల్ ప్రీత్ సింగ్ బిజీగా ఉన్నారు. నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ్'లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ బ్యూటీ, లోకనాయకుడు కమల్ హాసన్ - లెజెండరీ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ యాక్షన్ డ్రామా 'ఇండియన్ 3' లోనూ నటిస్తున్నారు. స్ఫూర్తిని నింపుతున్న రకుల్: గాయం వల్ల ఎంతటి కష్టం ఎదురైనా, అంతే ఆత్మవిశ్వాసంతో మళ్లీ కోలుకుని జిమ్‌లోకి అడుగుపెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ పోస్ట్ నెటిజన్లను, ఫిట్‌నెస్ ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇక జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు అధైర్యపడకుండా ముందుకు సాగాలని చెప్పిన రకుల్, అటు సినిమాలతో పాటు ఇటు ఫిట్‌నెస్ ప్రయాణంలోనూ మరింత సక్సెస్ సాధించాలని ఆశిద్దాం.



కావ్య థాపర్ తన అత్యంత బోల్డ్ మరియు ఆకర్షణీయమైన క్షణాలను ఆస్వాదిస్తోంది

## గ్లామర్ లుక్ లో 'మన్మథుడు' హీరోయిన్ అన్షు రచ్చ..



అక్కినేని నాగార్జున బ్లాక్‌బస్టర్ సినిమా 'మన్మథుడు'లో మహేశ్వరి పాత్రతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న అందాల భామ అన్షు. ఎన్నో సంవత్సరాలుగా వెండితెరకు దూరంగా ఉన్న ఈ హీరోయిన్, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన హాట్ ఫోటోలతో అందరినీ ఆశ్చర్యపరిచింది.. యూఏఈలోని అబుదాబి లగ్జరీ రిసార్ట్‌లో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ ఎల్లో ఫ్లోరల్ బికినీలో ఆమె చేసిన గ్లామరస్ ఫోటోషూట్ ప్రస్తుతం నెట్టింట హల్‌చల్ చేస్తోంది. అబుదాబి రిసార్ట్‌లో హాట్ పిక్స్: యూఏఈ అబుదాబిలోని ప్రసిద్ధ ఎమిరేట్స్ ప్యాలెస్ మ్యాండరిన్ ఓరియంటల్ లగ్జరీ రిసార్ట్‌లో అన్షు సరదాగా వెకేషన్ గడిపారు. అక్కడ ఎల్లో ఫ్లోరల్ టూ-పీస్ హాల్టర్ నెక్ బికినీ, బ్లాక్ సన్‌గ్లాసెస్ ధరించి దిగిన ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఇక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు 'మన్మథుడు' హీరోయిన్ గ్లామర్ ఏమాత్రం తగ్గలేదంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ హాట్ పిక్స్‌ను షేర్ చేస్తూ అన్షు ఒక ఎమోషనల్ క్యాప్షన్ కూడా రాసుకొచ్చారు. "ఈ కొత్త దశ నాకు చాలా భిన్నంగా, ప్రశాంతంగా అనిపిస్తోంది.. నాలో నేనే ప్రశాంతతను, ఆనందాన్ని పొందుతున్నాను" అని పేర్కొంటూ రిసార్ట్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఇక తన లైఫ్‌లోని ఈ కొత్త ఫేజ్ ఎంతో హ్యాపీగా సాగుతోందని ఈ పోస్ట్ ద్వారా వెల్లడించారు. 'మన్మథుడు' గుర్తింపు.. ఆ తర్వాత సినిమాలకు దూరం: ఇంగ్లాండ్‌లో పుట్టి పెరిగిన అన్షు, తన 16 ఏళ్ల వయసులో ఇండియాకు వచ్చినప్పుడు నాగార్జున సరసన 'మన్మథుడు' చిత్రంలో నటించే అవకాశం దక్కించుకున్నారు. తొలి సినిమాతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ భామ, ఆ తర్వాత ప్రభాస్‌తో 'రాఘవేంద్ర', అలాగే 'మిస్సమ్మ' చిత్రాల్లో చిన్న పాత్రలు చేశారు. అయితే కెరీర్ పీక్స్‌లో ఉన్న సమయంలోనే ఆఫర్లు వస్తున్నా సెలక్టివ్‌గా ఉంటూ సినిమాలకు దూరమై లండన్ వెళ్లిపోయారు. రీ-ఎంట్రీకి సిద్ధమైన 'మహేశ్వరి': సినిమాలకు ఎందుకు దూరమయ్యాననే విషయంపై గతంలో స్పందించిన అన్షు.. చిన్న వయసులోనే ఇండస్ట్రీకి రావడం వల్ల తన తండ్రి ఓవర్ ప్రొటెక్టీవ్‌గా ఉండేవారని, అందుకే బ్రేక్ తీసుకుని లండన్ వెళ్లానని చెప్పారు. ఇక ఇటీవల 'మన్మథుడు' రీ-రిలీజ్ సమయంలో మళ్లీ ఇండియాకు వచ్చి ఆడియన్స్ ముందుకు వచ్చారు. సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన ఈ భామ గత ఏడాది మజాకా మూవీ తో రీ-ఎంట్రీ ఇచ్చింది. సోషల్ మీడియాలో ట్రెండింగ్: ఎన్నాళ్లయినా తెలుగు ప్రేక్షకులకు 'మన్మథుడు' మహేశ్వరిగానే గుర్తుండిపోయిన అన్షు, ఇప్పుడు గ్లామరస్ లుక్‌లో దర్శనమివ్వడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఒకవైపు సోషల్ మీడియాలో గ్లామర్ పిక్స్‌తో నెటిజన్లను అలరిస్తూనే, మరోవైపు సెకండ్ ఇన్నింగ్స్ లో వెండితెరపై ఎలాంటి పాత్రలతో అలరిస్తుందో వేచి చూడాలి.

## ఎలైట్ క్రికెట్ లీగ్ లో 'అనకాపల్లి' ట్రైలర్.. సూపర్ రెస్పాన్స్!




టాలీవుడ్ లో రా అండ్ రస్టిక్ కథలకు ఎప్పుడూ మంచి డిమాండ్ ఉంటుంది. నేటివ్ ఎలిమెంట్స్ తో పాటు పక్కా మాస్ యాక్షన్ ఉన్న సినిమాలు ఆడియన్స్ ను త్వరగా కనెక్ట్ చేస్తాయి. ఇదే కోవలో ఇప్పుడు 'అనకాపల్లి' అనే పవర్ ఫుల్ టైటిల్ తో ఒక ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ సిద్ధమైంది. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప లీడ్ రోల్స్ లో నటించిన ఈ మూవీకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. లేటెస్ట్ గా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతోంది. విశాఖపట్నంలో ఎంతో గ్రాండ్ గా జరిగిన ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్ 2 వేదికగా ఈ ట్రైలర్ ను లాంచ్ చేయడం విశేషం. టాలీవుడ్ థండర్స్ టీమ్ సభ్యులైన హీరో శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, సుధీర్ బాబు, తరుణ్, అశ్విన్ బాబు వంటి పలువురు సినీ ప్రముఖులు వేలాది మంది అభిమానుల సమక్షంలో ఈ వీడియోను రిలీజ్ చేసి చిత్రయూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన పాటలు, టీజర్ తో మంచి ప్రమోషనల్ హైప్ క్రియేట్ అవ్వగా, ఇప్పుడు వచ్చిన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ఇక ట్రైలర్ విషయానికి వస్తే, ఇందులో చూపించిన విజువల్స్ చాలా సహజంగా, రస్టిక్ టోన్ లో కనిపించాయి. హీరో హీరోయిన్ల మధ్య సాగే లవ్ ట్రాక్ ఫీల్ గుడ్ గా అనిపిస్తుంటే, యాక్షన్ సీన్స్ మాత్రం వర్త్ అనిపించేలా ఉన్నాయి. ముఖ్యంగా విలన్ గా నటించిన తారక్ పొన్నప్ప నెగిటివ్ షేడ్స్ లో తన మార్క్ చూపించినట్లు అర్థమవుతోంది. మాస్, యూత్ ఆడియన్స్ కు కావలసినంత యాక్షన్ అండ్ రొమాన్స్ ఇందులో పుష్కలంగా ఉన్నాయని ట్రైలర్ కట్ చూస్తుంటే క్లారిటీ వస్తోంది. యాక్షన్ కే పరిమితం కాకుండా ఈ కథలో బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మిడిల్ క్లాస్ పేరెంట్స్ క్యారెక్టర్లలో దర్శకుడు త్రినాథరావు నక్కిన, నటి ఇంద్రజ కనిపించిన తీరు చాలా న్యాచురల్ గా ఉంది. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు మాస్ ఎలిమెంట్స్ ను సమానంగా బ్యాలెన్స్ చేస్తూ అన్ని వర్గాల ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందించారనిపిస్తోంది. ఈ సినిమాకు త్రినాథరావు నక్కిన స్వయంగా కథ, స్క్రీన్ ప్లే అందించడం కూడా ఒక పెద్ద అసెట్ గా మారింది. దేవ్ జండ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, డీఓపీ వర్క్ యాక్షన్ సీక్వెన్స్ లకు మంచి ఎలివేషన్ ఇచ్చాయి. శ్రీకృష్ణ అట్లూరి ఎడిటింగ్ వర్క్, ఉదయ్ భాగవతుల సంభాషణలు కథనానికి తగిన స్పీడ్ ను అందించినట్లు అర్థమవుతోంది. నిర్మాణ విలువల పరంగా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మేకర్స్ ఈ ప్రాజెక్ట్ ను తెరకెక్కించారు. ప్రస్తుతం ఆడియన్స్ కోరుకునే రా అండ్ రియలిస్టిక్ డ్రామాగా వస్తున్న ఈ 'అనకాపల్లి' చిత్రం ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. సరైన ప్రమోషనల్ ప్లాన్ తో వస్తున్న ఈ ప్రాజెక్ట్ కు ట్రైలర్ బాగా ప్లస్ అయిందనే చెప్పాలి. కాండ్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 7న గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ఈ రస్టిక్ లవ్ అండ్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Sharmila Shines with Gold as India Bag Six Medals on Day 5



As Preferred Source Glasgow [Scotland]: India enjoyed its best day so far at the Commonwealth Games 2026, winning six medals on Day 5, led by Sharmila Dhankar's historic gold in the women's shot put F57, while Gyaneshwari Yadav, Sarvesh Kushare and Valluri Ajaya Babu claimed silver medals, and Bindyarani Devi and Shilpa K. Shyla added bronze as the country's medal tally reached 10. The standout moment of the day came in para athletics, where Sharmila Dhankar produced a season-best throw of 9.81 metres to clinch gold in the women's shot put F57 event, becoming India's first-ever Commonwealth Games gold medallist in para athletics, according to ESPN.

The celebrations doubled for India after Shilpa K. Shyla was upgraded from fourth place to bronze following the disqualification of Nigeria's Eucharia Iyiazi, giving India its first double podium finish of the Glasgow Games. Ghana's Zinabu Issah claimed silver with a best effort of 8.65m. Indian athletics added another medal through national record holder Sarvesh Kushare, who scripted history by becoming the first Indian to win a silver medal in the men's high jump at the Commonwealth Games.

Kushare cleared 2.25m before narrowly missing out on gold on countback to Jamaica's Romaine Beckford, who also cleared the same height but enjoyed a cleaner series. England's Kimani Jack settled for bronze with 2.20m. Weightlifting once again proved India's strongest discipline, delivering three more medals to take the country's tally in the sport to six. Gyaneshwari Yadav opened India's account for the day by winning silver in the women's 53kg category on her Commonwealth Games debut. The 23-year-old, who moved up from the 49kg division to accommodate Olympic champion Mirabai Chanu, lifted a personal-best total of 199kg (88kg in snatch and 111kg in clean and jerk).

She completed all six of her attempts successfully and briefly held the Commonwealth Games clean and jerk record before Nigeria's Onome Omolola Didih surpassed it en route to gold with a Games-record total of 206kg. Later, Bindyarani Devi claimed bronze in the women's 58kg category to secure her second successive Commonwealth Games medal after winning silver in Birmingham four years ago. The Manipuri lifter totalled 199kg (87kg in snatch and 112kg in clean and jerk), while Nigeria's Rafiatu Folashade Lawal defended her title with a Games-record total of 229kg and Canada's Ann Sophie Taschereau won silver with 215kg.

In the final weightlifting event of the day, 22-year-old Valluri Ajaya Babu narrowly missed out on gold in the men's 79kg competition. The Andhra Pradesh lifter set a Commonwealth Games record of 149kg in the snatch before finishing with a total of 330kg (149kg+181kg). Malaysia's Muhammad Erry Hidayat snatched gold with 331kg after a Games-record clean and jerk of 184kg, while Scotland's Chris Murray took bronze with 325kg. India also registered encouraging performances across other disciplines. Long jumper Murali Sreeshankar comfortably qualified for the men's long jump final with an effort of 8.01m, while Lokesh Satyanathan also progressed with a jump of 7.77m. Tejas Shirse reached the men's 110m hurdles final after clocking 13.76 seconds in the heats, though he later finished last in the final. Gurindervir Singh's campaign ended in the men's 100m heats after he clocked 10.39 seconds, finishing 28th overall. In swimming, Olympian Sajan Prakash advanced to the men's 200m butterfly final with a time of 1:59.58 before finishing eighth in the medal race. Aryan Nehra placed seventh in the men's 800m freestyle final. Para swimmer Swatik Patil qualified for the men's 100m breaststroke SB9 final with the sixth-fastest time in the heats before finishing fifth in the final. India's boxers continued their strong run, with Sachin Siwach defeating England's William Hewitt 4-1 in the men's 60kg round of 16, Ankush registering a dominant 5-0 victory over Antigua and Barbuda's Zalaan Jan in the men's 80kg division, and Sakshi Choudhary beating Botswana's Lethabo Modukanele 5-0 in the women's 51kg category. Sumit Kundu, however, bowed out after losing to Northern Ireland's Jon McConnell in the men's 70kg round of 16. Elsewhere, Protistha Samanta finished seventh in the women's vault final in artistic gymnastics, while Putul Sonowal suffered a defeat against Kenya's Anwar Hamada in the men's singles sectional play in bowls. At the end of Day 5, India had won 10 medals -- two gold, five silver and three bronze. India's medallists so far are Mirabai Chanu (gold, weightlifting), Sharmila Dhankar (gold, women's shot put F57), Rishikanta Singh (silver, weightlifting), Muthupandi Raja (silver, weightlifting), Gyaneshwari Yadav (silver, weightlifting), Sarvesh Kushare (silver, men's high jump), Valluri Ajaya Babu (silver, weightlifting), Bindyarani Devi (bronze, weightlifting), Shilpa K. Shyla (bronze, women's shot put F57) and Jhandu Kumar (bronze, para powerlifting).

## Assam Govt Withdraws Cases Against Protestors, Assures No Future Action



Guwahati: The Assam government on Monday announced that it will withdraw cases and other legal proceedings initiated against people who participated in protests over the alleged NEET-UG examination irregularities. In a press release issued by the Home and Political Department, Assam, a total of five cases had been registered in Assam in connection with the protests, resulting in the arrests of 13 persons. As regards, these cases registered prior to 6pm on 26.07.2026, after careful consideration to all aspects to the circumstances and the consequent need to strengthen accountability and undertake systemic reforms across the examination and higher education ecosystem, the government of Assam has decided- no adverse legal action will be initiated by any of the Police authorities within the State against those persons who have been involved in these protests. The release said the process for withdrawing the registered cases, irrespective of the stage of the process within the State of Assam, will be initiated as per law promptly. With regard to arrests/ detentions already made against the cases registered as stated above, the process for reviewing the arrests and releasing the arrested persons will be initiated expeditiously. The Government does not propose to take any further adverse action against the individuals involved in the protests, and the matter shall be treated as closed without any future proceedings on this account, as per the press note. CJP chief spokesperson Saurav Das shared the order on X and said, "Next up, Assam Government guarantees release of all arrested protesters, no FIRs or action in future, and withdrawal of all existing FIRs." WorldNews In a separate post on X, Das said, "After Bihar and Assam notifications, we have just been guaranteed that no authority will proceed against protesters in Rajasthan. No FIRs have been registered. None will be. We are continuously working to ensure all other risky BJP/NDA states release notifications in the required language in protester's interest. We will never let any youth fight this alone!" In another post shared on X, Saurav Das said the representatives of the government met the party. "Government's representatives met us. The meeting lasted for 2-3 hours. They shared copies of the Bihar and Assam notifications guaranteeing FIR withdrawals, no action in future, and release of all detainees and arrestees. They've reiterated their promise of releasing guarantee-notifications by union government and other BJP/NDA states by tomorrow. Hopefully, the agreed upon language shall be used. No protester will be left alone. We are all in this together," he said. The agitation was called off on July 25 after Dharmendra Pradhan resigned. The government had then agreed with CJP and activist Sonam Wangchuk to drop cases, prevent police intimidation and introduce anti-paper leak legislation.draws-cases-against-protestors-assures-no-future-action-1974490

## Indian Govt Summons Meta Head




Meta on Tuesday said a video of Prime Minister Narendra Modi that was blocked on Facebook had been "removed in error" and has now been restored. The development came as the IT Ministry summoned Meta's Global Head of Public Policy over the removal of the Prime Minister's Facebook post addressed to the youth, according to sources. In a statement, the social media company clarified that the removal was inadvertent and confirmed that the content is once again available on the platform.

We removed the video in error. It has now been restored," Meta said, without providing further details on the reason behind the mistaken removal or how the error occurred. According to sources, the government is treating the incident seriously and is examining both Meta's explanation and the circumstances that led to the video's removal.

Sources said the IT Ministry has summoned Meta's Global Head of Public Policy to explain the circumstances surrounding the removal of the Prime Minister's post. Meta representatives and other concerned officials may also be asked to provide further clarification. The video, uploaded on July 23, featured Prime Minister Narendra Modi's message to Gen Z during a student protest organised by the Cockroach Janta Party (CJP). In his address, the Prime Minister said the government would announce tougher measures to tackle paper leaks and reiterated its commitment to ensuring a transparent and fool-proof examination system.

The video was uploaded across the Prime Minister's official social media platforms and remained accessible on other platforms even as it was briefly unavailable on Facebook. The clarification came after the Prime Minister's video was briefly unavailable on Facebook, prompting questions over its removal. Meta did not elaborate on whether the incident was caused by an automated moderation system, a technical glitch or any other internal process. The company also did not specify how long the video remained unavailable before it was restored.

## Puri's Grand Rath Yatra Concludes After Niladri Bije



Bhubaneswar: The annual Rath Yatra festivities came to a ceremonious close in Odisha's pilgrim town of Puri in the early hours of Tuesday with the completion of Niladri Bije, the sacred ritual marking the return of Lord Jagannath, Lord Balabhadra and Devi Subhadra to the sanctum sanctorum of the 12th-century Srimandir after their nine-day sojourn at the Gundicha Temple. The elaborate ritual, witnessed by thousands of devotees who stayed back in Puri until late into the night, began with the Pahandi Bije procession at around 4 pm on Monday. Amid the rhythmic beats of gongs, cymbals and traditional percussion instruments, servitors carried the deities one after another from their majestic chariots to the temple in a slow, swaying procession steeped in centuries-old tradition.

Lord Balabhadra was the first to descend from the Taladhwaja chariot, followed by Devi Subhadra from the Darpadalan chariot. Both deities entered the temple before midnight after the completion of prescribed rituals. Lord Jagannath, however, remained on His Nandighosa chariot for several additional ceremonies and finally entered the temple at around 1.30 am on Tuesday, formally bringing this year's Rath Yatra celebrations to an end.

Niladri Bije is regarded as one of the most emotionally significant rituals in the Jagannath tradition. While Rath Yatra symbolises the annual journey of the sibling deities to their birthplace at the Gundicha Temple, Niladri Bije marks their return to the Srimandir, signifying the restoration of divine order and the resumption of the temple's regular rituals. The highlight of Niladri Bije is the unique Lakshmi-Narayana Nasa, popularly described as the divine argument between Lord Jagannath and Goddess Lakshmi. According to temple tradition, Goddess Lakshmi, upset over being left behind during the Rath Yatra, refuses to allow Lord Jagannath entry into the temple. The symbolic exchange between the divine couple, enacted by servitors through ritualistic dialogue, reflects the affectionate bond and playful domestic discord between husband and wife. The episode has become one of the most cherished traditions of Jagannath culture, portraying the deities in deeply human terms while conveying profound spiritual symbolism. To appease the angry Goddess Lakshmi, Lord Jagannath offers her Rasgolla, a soft cheese-based sweet that has become inseparably linked with Niladri Bije. The offering, known as the Rasgolla Gobinda ritual, signifies reconciliation, forgiveness and the restoration of harmony between the divine couple. Only after Goddess Lakshmi accepts the offering does she permit Lord Jagannath to enter the temple, symbolically ending the brief estrangement. The ritual has acquired immense cultural significance in Odisha and is celebrated annually as Rasgolla Dibasa, highlighting the state's rich culinary and religious heritage.

# ఏ ఐ ఇంజనీర్ అఖిలేష్ కు ఘన సన్మానం



యు కొత్తపల్లి జూలై 28(జి ఎస్ బి వార్త ) ఏ ఐ ఇంజనీరుగా కోటి ఆరు లక్షల ప్యాకేజీతో కెనడా కంపెనీ లో కొలువు సాధించిన మాల్తి అఖిలేష్‌కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.చదువు పై మక్కువతో ఉన్నత స్థాయికి చేరుకున్న అఖిలేష్కు గ్రామస్తులు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు.గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం సాధించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని కొనియాడారు. కష్టించి చదివితే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చని అఖిలేష్ రుజువు చేశాడన్నారు, తన విజయానికి తల్లిదండ్రుల కష్టం ఉపాధ్యాయుల సలహాలు నిరంతర శ్రమే కారణమని అఖిలేష్ పేర్కొన్నాడు.ఈ సన్మానకార్యక్రమం లో రావు చిన్నారావు,ఆనాల సుదర్శన్,ఆనాల గోవింద్,లొల్ల సత్తిపండు,మాల్తి అప్పారావు,మచ్చికంటి చలపతిరావు,మానే సూరిబాబు రాపర్తి శ్రీకృష్ణ శ్రీనివాస్,గింజాల శ్రీనివాస్ పందిరి కుమారస్వామి, వేమగిరి నాని, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు అఖిలేష్‌ను అభినందించారు.

# ఎండపల్లి, అమీనబాదలలో పొలం పిలుస్తోంది




యు కొత్తపల్లి జూలై 28జిఎస్ బి వార్త ) ఎండపల్లి,అమినాబాద్ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి జోగిరాజు మంగళ వారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి వివరించి రైతు లందరు క్రాప్ ఇన్సూరెన్సు చేయించు కోవాలని తెలియజేసారు . రైతు లందరు ఎఫ్ ఎఫ్ ఎస్ అప్ ద్వారా ఎరువులు తీసుకోవాలని చూసించారు..రైతన్నలు ఖరీఫ్ 2026 కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగిరాజు పేర్కొన్నారు పంటల బీమా పథకం జూలై 15 నుండి ఆగస్టు 15 వరకు నమోదు జరుగుతుందన్నారు అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు తదితర కారణాలవల్ల రైతు నష్టపోకుండా ఉండేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం భరోసా అన్నారు. ఎకరానికి రైతు 760 రూపాయలు చెల్లిస్తే 38 వేల రూపాయలు బీమా వర్తిస్తుంది కాకినాడ జిల్లాకు సంబంధించి ఐసిఐసిఐ, లంబార్డు బీమా కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ కవరేజ్ జరుగుతుందన్నారు.పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంటు, మొబైల్ నెంబరులతో బ్యాంకులలో ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు

# త్రాగునీరు,డ్రైనేజీలపై దృష్టి సారించాలి...



యు కొత్తపల్లి జూలై 28(జి ఎస్ బి వార్త ) యు కొత్తపల్లి మండలం వాకతిప్పపంచాయతీ.కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాకతిప్ప ఎస్.సి. పేటలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు గత వారం రోజులుగా వాకతిప్ప పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మూడు ఎస్.సి. పేటల్లో పర్యటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడగగా వారు డ్రైనేజీల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, సిమెంట్ రోడ్లు వేయక చిన్నపాటి వర్షానికి రోడ్లపై మోకాలి లోతు వరకూ నీరు చేరడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని నాగులపల్లి ఏరియా రక్షిత మంచి పథకం ద్వారా అందించే కుళాయిలలో కలుషితమైన నీరు రావడంతో డయేరియా లాంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, పేటలో వున్న పాఠశాలను 5 వ తరగతి వరకూ పెంచాలని, స్మశానానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి విద్యుత్ మంచినీటి సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో వున్న ఉపాధి పనుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జి. అప్పారెడ్డి, కె.వి.వి.సత్యనారాయణ, కె.నాగేశ్వరావు, ఏ. వాసు, ఏ. సుబ్రహ్మణ్యం, సిహెచ్. సాంబశివ, ఏ. సత్యవతి, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండిటితోనూ కూటమి ముందడుగు



కొత్తపేట, జూలై28, జన్మభూమి. : కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ప్రజలకు అందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా మంగళవారం కొత్తపేట మండలం ఆవిడి కండ్రిగ గ్రామాల్లో ఏపీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి కూటమి నాయకులతో కల్సి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలందరినీ కలుసుకొని గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు ఎన్డీఏ కూటమి పాలనలో ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్రయం రాష్ట్ర అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో అనేక కంపెనీలు వస్తున్నాయని రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతుందని పోలవరం వచ్చే ఏడాది పూర్తవుతుందన్నారు గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేకుండా గుంతల రహదారులతో విధ్వంస పాలన ప్రజలు చూశారన్నారు రైతులకు తమ భూములపై హక్కులు లేకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి దుర్మార్గపు చట్టాలతో ప్రజల్ని ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు రాష్ట్రంలో నియోజకవర్గంలో అరాచకాలతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేశారని నాటి రోజుల్లో జరిగిన పాలనను గుర్తు చేశారు ప్రస్తుతం ప్రజలతో మాట్లాడినప్పుడు వారు కూటమి పాలన పట్ల సంతృప్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు గత రెండేళ్లలో అమలైన సంక్షేమం గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రజలే వివరిస్తున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి ఇంటింటికి అందుతున్న సంక్షేమం ప్రజల కళ్ళల్లో సంతోషాన్ని కనబరుస్తుందన్నారు పింఛన్ల పెంపు తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఉన్న చదువుకునే ప్రతీ బిడ్డకు రూ13 వేలు చొప్పున తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు అన్నదాత సుఖీభవ కింద రూ20 వేలు అందించడం జరిగిందన్నారు కొత్తపేట నియోజకవర్గంలో గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి--- చవ్వాకుల



కాజులూరు (జి ఎస్ బి వార్త) జులై 28 : కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కాలములో గ్రామాల లో సిసి రోడ్లు డ్రైనేజీలు పెన్షన్లు వంటి సంక్షేమ అభివృద్ధి పదములో దూసుకుపోతుందని కాజులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సవ్వకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు ) అన్నారు మంగళవారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాజులూరు మండలంలో తణుకు వాడ సలపాక గొల్లపాలెం ఆర్యవటం గ్రామాల్లో డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న.మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ .తనకు వాడ సొసైటీ చైర్మన్ సతీష్.మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనం అర్జున్ రావు గొల్లపాలెం సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ.ఆర్యభట్టం సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి పోతురాజు భీమారావు క్లస్టర్ పలివెల రాజు చందాల బాబి చందార ఆదినారాయణ ఆర్యావటం గ్రామ కమిటీ అధ్యక్షులు దొరబాబు కూటమి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ పార్టీ పిలుపుమేరకు యువత,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ధర్నా



అమలాపురం జూలై 28( జి.ఎస్. బి వార్త ) : డీఎస్సీ వ్యవహారంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలనీ, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు బొమ్మి ఇజ్రాయిల్. తోట త్రిమూర్తులు. అమలాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్. మాజీ ఎంపీ చింతా అనురాధ. కుడుపూడి భరత్ భూషణ్. చెల్లుబోయిన శ్రీనివాసరావు. ఒంటెద్దు వెంకన్న నాయుడు. కటకం శెట్టి ఆదిత్య.సంసాని బుల్లి నాని. కుంచె రమణారావు.విత్తనాల శేఖర్. కేతా భాను తేజ.కావున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, వివిధ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి




కాకినాడ రూరల్:(జిఎస్ బి వార్త) : కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చేరవేసి, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని పెనుమర్తి గ్రామంలో మంగళవారం ఉత్సాహభరితంగా జరిగింది. టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిన ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రత్యేకంగా సూపర్-6 హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, సామాజిక భద్రతా పథకాలు వంటి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ.. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రతి కుటుంబానికి చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలు, సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలతో పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకట్రాజు, పెనుమర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంకె వీరబాబు,క్లస్టర్ కన్వీనర్లు సరిదే నాగ హరినాథ్, ప్రకాశ్, కొమరిశెట్టి నరసింగరావు, సీనియర్ నాయకులు మాసుమెను గంగయ్య, కాళ్ల శ్రీనివాస్, కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికం గా కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : అర్హులైన ప్రతీ కుటుంబానికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా మంగళవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్థానిక 26 వ డివిజన్ నందు పర్యటించి రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి వర్గానికి మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, ఎం.డి ఆన్సర్, సంఘాని నాగూర్, వీణ ఖాన్, సంఘాని గంగాధర్, కొనాడ ప్రకాష్, పాలెపు రాజు, కొల్లు ప్రకాష్, సంఘాని పెద్ద నూకరాజు, ఓలేటి ఆదినారాయణ, మేడ విజయ, మహమ్మద్ జహూర్, పూజారి రమ్య, సాహుల్ సయ్యద్, ఫైసల్, తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై నేటి నుండి మూడురోజుల పాటు "వరుణయాగం"




అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 28 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు దేవాదాయ కమిషనరు వారి ఆదేశముల ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అతివృష్టి,అనావృష్టి నివారణార్థం బుధవారం నుండి వరుణయాగం, పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండుటకు లోకకళ్యాణార్థం రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో మూడు రోజులపాటు వరుణ దేవుని అనుగ్రహం కొరకు జపములు చేయవలసినదిగా కమిషనర్ ఆదేశించి ఉన్నారన్నారు. సదరు ఆదేశముల ప్రకారం ది. 29. 7.2026వ తేదీ నుండి 31.7.2026 వరకు అనగా మూడు రోజుల పాటు వైదిక కార్యక్రమములు చేయుటకు గాను వైదిక కమిటీ వారు నిర్ణయించి ఉన్నారన్నారు. అందులో భాగంగా బుధవారం ఆషాడశుద్ధ పౌర్ణమి రోజున ఉదయం ఏడు గంటల నుండి దర్బారు మండపము నందు గణపతి పూజలు, మండపారాధన,అగ్ని ప్రతిష్టాపన , వరుణ జపములు, వరుణ నామములు పారాయణలు, విరాట్ పర్వము పారాయణ, ఋష్య శృంగ ఆవాహన మొదలగు వైదిక కార్యక్ర ములు జరుగుతాయని, . దానితోపాటుగా కొండ దిగువన పంపా సరోవరం నందు నలుగురు రుత్వికులచే జపములు, మరియు విరాటపర్వం పారాయణ నిర్వహించబడునన్నారు.. సదరు కార్యక్రమము ఆఖరి రోజున అనగా 31వ తారీకున ఉదయం 11 గంటలకు దర్బారు మండపము నందు జరిగే వరుణయాగానికి పూర్ణాహుతి కార్యక్రమము తో పూర్తగునని కావున గ్రామస్తులు మరియు భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరారు.

# ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయ పథకం నిధుల వినియోగంలో వైసీపీ హయంలో తీవ్ర నిర్లక్ష్యం



న్యూఢిల్లీ, జూలై 28:(జిఎస్ బి వార్త) వైఎస్సార్సీపీ ప్రభుత్వం (2019--2024) హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయ పథకం కింద భారీగా నిధులు విడుదల చేసినప్పటికీ, వాటి వినియోగంలో నిర్లక్ష్యం చోటుచేసుకుందని రాజ్యసభలో వెల్లడైంది. మంగళవారం రాజ్యసభలో తెదేపా ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 2020-21 నుంచి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కింద రూ. 19,707.19 కోట్లు మంజూరు చేయగా, రూ. 19,287.72 కోట్లు విడుదలయ్యాయి. అయితే అందులో రూ. 17,993.75 కోట్లు మాత్రమే వినియోగించినట్లు పేర్కొంది. అంటే, కేంద్రం విడుదల చేసిన నిధుల్లో దాదాపు రూ. 1,294 కోట్లు వినియోగం కాకుండా మిగిలిపోయినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాది కాలంలో 2024--25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం విడుదల చేసిన రూ. 7,901.56 కోట్లలో దాదాపు 90 శాతం నిధులు వినియోగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

# చౌక డిపోల్లో స్టీమ్ రైస్ పంపిణీ

'చౌకధరల డిపో ద్వారా అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ప్రజలు ఎందుకు పూర్తి స్థాయిలో వినియోగించడం లేదు..? ప్రతి కేజీ మీద రూ. 56 మేర రాయితీని వెచ్చిస్తుంటే ఆ బియ్యం ప్రజలకు ఎందుకు అక్కరకు రాకుండాపోతున్నాయి..? అనే విషయం మీద రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లోతుగా అధ్యయనం చేసింది. నిపుణులు, ఆర్థికవేత్తలు, ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాత ప్రజా పంపిణీలో ఇప్పుడు అందిస్తున్న బియ్యం స్థానంలో, ప్రజలు ఆసక్తి చూపిస్తున్న స్టీమ్ రైస్ అందిస్తే వినియోగం పెరుగుతుందని గుర్తించామ'ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. దీనివల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతుందని, బియ్యం పక్కదారి పట్టడం తగ్గుతుందని చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగింపు సందర్భంగా ఆయన ఢిల్లీలో ఆంధ్ర భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

